Th FirstT lugu B' weekly in Andh Desa The ly T l guN wap p
for H E H Th Nizam Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౮-౦
విడి పత్రిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn) MONDAY 16-10-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ ఆశ్వయుజ బ॥ ౧౨ సోమవారము ౧౧ ౧-౧౩౪౩ ఫ { సంచిక ౪౫

హరిజనుడు

నందిరాజు రాఘవేంద్రరావు

సీ. తనవుచే యర్పించి తనసేవ గలవారి
మెచ్చువాఁడు వరంబు లిచ్చువాఁడు,
పనిరాకారుఁడై వ్యాపించి యంతయు
కొలుచువాఁడలమేలు తెలుపువాఁడు
సర్వశక్తుండయి సకలంబు రచియించి వ
జాలువాఁడు జగంబు లేలువాఁడు
నిగమసంస్తుత్యుఁడై నిరతమానందించు
ఖ్యాతివాఁడసమాన ప్రతిభవాఁడు
గీ. కలుగువాఁడు దయాదీప్తి వెలుఁగువాఁడు
వలచువారల మనముల నిలుచువాఁడు
కలుష తిమిరమ్ము నణుగంట ద్రోలుచువాఁడు
దేవదేవుఁడు నిత్యంబు దిక్కునాకు.

నేను పంచముఁడను ప్రాపంచక వ్యక్తిత్వమునం దధమాధముఁడనౌదుగాక ఆయనంతజ్యోతియందు నేనును నొక కిరణముగనే ప్రకాశించుచున్నాను. పరమపావనమై మహోన్నతమో యామున్నతమైన నా యార్యమతమున నెన్నఁడు కనివిని యెఱుఁగని యధమాధమస్థితియందు, కాలప్రవాహమునఁబడి కొట్టుకొనుచు, దరిగానక విలపించువాఁడను. శత శతాబ్దములనుండి నా పవిత్రజీవితమును సవర్ణుల వినోదార్థము త్యాగమొనర్చిన మహావీరుఁడను. ప్రజాస్వామ్యధ్యేయములకు మానవత్వముడిగి, పశుత్వమ్ము పెచ్చుపెరుగుచుండిన నీ కలికాలమున నైతము, మానవత్వము పునరుజ్జీవింప శక్తిసామర్థ్యముల భగవానుని యనుగ్రహమున వడసిన మహాదృష్టవంతుఁడను. దయాంతరంగుఁడను. దయానందుఁడు నానిమిత్తము తన పవిత్రజీవితమును త్యాగమొనర్చినవాఁడు. వన్నుద్ధరించు నిమిత్తమే. రామమోహనుఁడు తన సర్వస్వమును ధారవోసినవాఁడు, నేనునన్ను దరిజేర్చుటకే మహాత్ముడు ప్రాయోపవేశమును చేసినవాఁడు, ఇంతకును, నేనొనర్చిన పాపమేమి? పరమాత్మ నిర్మిత జగత్కుటుంబమునందొక భాగినే యునిగ జనించుటయే నాచేసిన అపరాధము. ఇత్యాది గ్రహింపకోవరించెను సన్యాసులకు తాల్మివహించి, వారిని రాదరణకు పాలయి, వారి దక్షత్వమునకు, నాజీవిత మునుమొలిచి మొ చున్నవాడను. నమ్రత, వివేకము, శాంతము భూతదయ మున్నగు సద్గుణముల కాటపట్టయిన నా కుటీరమే నాకు స్వర్గము. నా, పరహితకర్మముల నకొనసాగుట నావేర్పాటు? నా జననీ జనకులు నాకు గఱపిన విద్యాఫలము. ఇతరులకు పూజ్యులకు, మ్రొక్కుచు లేము కల్పించుచున్నారు. భూలోక స్వర్గము నరకమయి మార్చివేయుచున్నవారు అరుంధనాగరము నిండము నశాంతవాయువుల ప్రపంచమును నా సేతు హిమాచలము వరకు

బరపుచున్నవారు పరమ పవిత్రమగు నాయార్య మతమున నపస్వరములు నిలచుటకేనియు నాకు తావులేదు ఇక దేవాలయమున ప్రవేశించుట కేకాదు, ఆపేరెత్తుటకేనియు నాకు హక్కులేదు విద్యాభ్యాసమునకు నా ధర్మమే సన్నాటంకమై రచుచున్నదాయన సంశయ మింకను తీరలేదు గనుక నే ఇస్లామునుమతమింత యచిరకాలమున నింత గాఢముగ నాటికొనిపోయినది క్రైస్తవమత మింత ప్రాముఖ్యత వహియున్న యది విరివ

గజాతులేమాత్రము నాటంకపరచుటకు బూనకొనకపోవుటయేగాక, వీరలనిన వారికెంతతెరవో, గౌరవము ఇన్ని యిక్కట్టులబడుచు, నేనిన్నిశతాబ్దములు వీరికి తలయొగ్గి సంతసమున భయభక్తుల వెల్లడిచేయుచున్న వాడన్న, ఇంకను నెన్ని యిడుములు పడవలసినను మనఃపూర్వకముగ సహించెదను నాసోదరులు తమ కన్నులు దెరచువరకు సహసించెదను, మానవత్వమునకు, మా

నవత, శాంతము, భూతదయ, పరమోత్కృష్టధర్మములను నవియే భూషణములు అవి నాయార్యధర్మములో నేనే యశాంతిబూనిన అసహనాభావము ప్రకటించిన ప్రపంచమే తాదుమారగును, నేనులేనిది, నామతమేలేదు, ఇది నిరాఘాటముగ నొక్కి బలుకు సాహసము నాకుమాత్రమేకలదు ఇక నన్నస్పృశ్యుడని పలుకు సాహస మెవరికిగలదో ప్రపంచమే నిర్దేశింపగలదు

భారతీయాయుర్వేదాజ్ఞ ప్రసవ తన్త్రము

గర్భోత్పత్తి విధము

ఈ భారతీయ ప్రసవతన్త్రమునుగూర్చి పాశ్చాత్య దేశీయ యగుమేయో యనునొక వ్యక్తి పూర్వ (అఱువది వత్సరముల) కవకాయము భారతీయులకు ప్రసవ శాస్త్రమేలేదని నిరసించెననియు నంతతో నొక గ్రంధరూపమున వ్రాసెననియు మాట సందర్భముచే నొక సమయమున నాంగ్లభాషా కోవిదులగు ఆప్తలోకము తెలియజేసిరి. అంతకష్టమై తగిన ప్రమాణములదే వారికి సమాధానముచెప్పనిగాని భారతీయ సాంప్రదాయామతానుగులగు వారద్వాని వ్యాసరూపమున లోకమునకు తెలియజేయు టావశ్యకమని హెచ్చరించుటచే నీవ్యాసము వ్రాయవలసి వచ్చినది

ప్రసవ తంత్రమననేమి?

ఇందు స్త్రీలు గర్భము ధరించినది మొదలు ప్రసవముజెందువరకుగల విధులు (అనగా) గర్భపు వృద్ధియు ప్రసవ నియమములను విషయములను తెలియజేయబడును

గర్భమనగా నేమి?

ఏట్లు గర్భము వృద్ధినొందును?

సూ॥ శుక్రశోణిత జీవసంయోగేతుఖలుకు
క్షిగతే గర్భ సంజ్ఞా భవతి చ శ్లో॥

స్త్రీపురుష సంయోగమున శుక్రశోణితములయందుగల జీవరేణువులుగలసి స్త్రీగర్భాశయమున ప్రవేశించుట యది గర్భమనబడును

సూ॥ గర్భత్వ మాపన్నః ప్రథమేమాసి సంమూర్ఛితః
సర్వధాతుకలుషీకృతః ఖేటభూతో భవత్యవ్య
క్తవిగ్రహః సద సద్భూతాఙ్గావయవః చ శ్లో॥

అట్లు గర్భాశయము ప్రవేశించిన శుక్రశోణితాత్మ రూపమగు జీవరేణువులు గర్భధారణమగు మొదటి నెలయందు ఒక రూపముగాని అవయవస్థలముగాని యేర్పడక గర్భకోశాంతరమగు యితర ధాతువులతో గలసిమూర్ఛనొందినవియై పలచని శ్లేష్మము (కోడిగ్రుడ్డుయందలి తెల్లనిసొన) వలెనుండును

సూ॥ ద్వితీయే మాసి ఘనః సంపద్యతే పిణ్డః పేశ్యర్బుదం వా చ శ్లో॥

ఆపై రెండవనెలయందు గట్టిపడి గుండ్రముగాగాని లేక చదరముగాగాని లేక పొడవుగాగాని ఒకయాకారమేర్పడినదగును యీయాకారముల భేదములనుబట్టి గర్భస్థమగు పిండము స్త్రీపుంనపుంసక భేదములను నిర్ణయించుటకవీలుకలుగును

సూ॥ తత్ర ఘనః పురుషః స్త్రీ పేశీ అర్బుదం నపుంసకం

ఆ పిండము గుండ్రముగానున్నచో పురుషశిశువనియు చదరముగా నున్నయెడ స్త్రీశిశువనియు పొడవుగానున్న గర్భస్థ శిశువు నపుంసకముగ జన్మించునవియు తెలుసుకొనవలయును

ఇదియేగాక గర్భస్థమగు పిండము యొక్క స్త్రీపుంనపుంసక భేదములను నిర్ణయించుటకు యింకను యనేకవిధులు చెప్పబడియున్నవి కాని యిప్పుడు మాకనుపడిన యాదీగా నున్నది

సూ॥ తత్ర యస్యా దక్షిణే స్తనే ప్రాక్పయోదర్శనం భవ
దక్షిణాక్షి మహత్వంచ పూర్వం చదక్షిణం సక్థి
క్షీరంగరి బాహుళ్యాచ్చ పున్నామధ్యేయేషు గర్భేషు
దౌహృదమభ్యా యల స్వప్నేషు పద్మోత్పల కుముదామ్రాతకాదీని పున్నామాన్యేవ ప్రసన్న
ముఖీ చ భవతి తాం బ్రూయాత్పుత్ర మియం
జనయిష్యతీతి తద్విపర్యయేకన్యాం సు శ్లో॥

మొదట దక్షిణ స్తనమునకు పాలుగనబడుట కుడి కనుబొమ పెద్దదగనగుపడుట కొలది కుడితొడ గర్భభారము ననుభవించునట్టులగుపడుట పురుషవాచకములైన వస్తువు మీద ఎక్కువ మొదలగువానియందు యిచ్ఛగలుగుట స్వప్నమునందు తామరపువ్వులు తెల్లకలువలు మామిడిపండ్లు మొదలగు పున్నామకములైన వస్తువులగాంచుట ముఖము ఎల్లప్పుడు ప్రసన్నముగ నుండుట ఇట్టిలక్షణములుగల గర్భిణీస్త్రీ పుత్రుని ప్రసవించును పైలక్షణములకు విపరీతలక్షణములుగలది కన్యకను ప్రసవించును

సూ॥ మధ్యే ద్విధా యత్పార్శ్వే ప్రవ్రజతే ద్విగర్భ
దక్షిణేన ప్రసావానాకాలమున్నతం చ మస్తన మధ్యే ప్రసావానాకాలమున్నతం

[illegible]

మందు [illegible] నిగమున

[illegible]

ఏగర్భిణీ స్త్రీకి కడుపుమధ్యభాగము పల్లమైనదానివలె గనుపించుచుండునో ఆట్టిస్త్రీ యవలలను ప్రసవించును

సూ॥ తృతీయేమాసి సర్వేన్ద్రియాణి సర్వాఙ్గావయవా
శ్చ యౌగపద్యేనాభి నిర్వర్తన్తే చ శ్లో॥

మూడవనెలయందు ఆకారముగాయేర్పడినయాజీవపిండమునకు సర్వేంద్రియములును సర్వావయవములును శుక్రశోణితపంచమహాభూతాత్మకములయియేర్పడును

సూ॥ చతుర్థేమాసి స్థిరత్వమాపద్యతే గర్భః తస్మాత్త
దా గర్భిణీ గురుగాత్రత్వ మాపద్యతే విశేషేణ

నాలుగవనెలయందు గర్భమునకు నిలకడయేర్పడును గావున గర్భిణీస్త్రీ కొద్దిగా సిరిబోనికొనుట (లావుబాటినిగ నగపడుట) సంభవించును

సూ॥ పఞ్చమేమాసి గర్భస్య మాంసశోణితోపచయో భ
వత్యధికమన్యేభ్యో మాసేభ్యః తస్మాత్తదాగర్భిణి
కార్శ్యమాపద్యతే విశేషేణ చ శ్లో॥

అయిదవనెలయందు గర్భమునకు రక్తమాంసము అధికమగుట తటస్థించును ఆకారణముచే యితరనెలలకన్న గర్భిణీస్త్రీ కొంచెము సన్నగిలుటయు గర్భము [కడుపు] ఎత్తుగ గనుపించుటయు గలుగును

సూ॥ షష్ఠేమాసి గర్భస్య బలవర్ణోపచయో భవత్యధిక
మన్యేభ్యో మాసేభ్యః తస్మాత్తదాగర్భిణీ బలవర్ణ
హానిమాపద్యతే విశేషేణ చ శ్లో॥

ఆఱవనెలయందు గర్భమునకు బలము రూపము నధికముగా యేర్పడును అందువలన గతనెలకంటె గర్భిణీస్త్రీ యీనెలలో తెల్లబాఱినట్లుండి కొంచెము నిస్సత్తువగా గనుపించును

సూ॥ సప్తమేమాసి గర్భః సర్వభావైరాప్యాయ్యతే త
స్మాత్తదాగర్భిణీ సర్వాకారైః క్లాన్తతమా భవతి

ఏడవనెలయందు పిండము సమస్తభావములతో నొప్పుచుండును ఈ నెలయందు గర్భిణీ విశేషముగా డస్సియుండును

సూ॥ అష్టమేమాసి గర్భశ్చమాతృతో గర్భశ్చమా
తా రసవాహినీభిః సంవాహినీభి ర్ముహుర్ముహురోజః
పరస్పరత ఆదదాతే గర్భస్య సంపూర్ణత్వాత్ త
స్మాత్తదా గర్భిణీ ముహుర్ముహుర్ముదా యుక్తా భవ
తి ముహుర్ముహుర్గ్లానా తథా గర్భః తస్మాత్త
దా గర్భస్య జన్మవ్యాపత్తి ర్భవత్యోజసో
నవస్థితత్వాత్ తం వర్జయ మాసమష్టమమ
మగణ్యమిత్యాచక్షతే కుశలాః చ శ్లో॥

ఎనిమిదవదియగు నెలయందు యింకను గర్భము (అవయవముల పెంపు) అసంపూర్ణముగా నుండుటచే తల్లియొక్క రసవాహినులగు నాడులనుంచి గర్భము తనయొక్క రసవాహినులతో ఓజస్సును గ్రహించుచుండును గనుక యీయెనిమిదవ మాసమున గర్భిణీస్త్రీ యొకప్పుడు వికాసముగాను మరియొకప్పుడు విచారముగాను యున్నట్లు గాన్పించుచుండును ఇటువంటి సమయమున నొకప్పుడు ఓజస్సు సరిగా నందకగాని లేకగాని యుండుట తటస్థించినచో గర్భమునకు అపద సంభవించును యీకారణముచేత శారీర వేత్తలు యీయెనిమిదవ మాసమును లెక్కజేయదగదని చెప్పెదరు గర్భాంతనాడీభయము గలదగుటచే

సూ॥ తస్మిన్నేకదివసాతిక్రాన్తేపి నవమ మాస ముపాదా
య ప్రసవకాల మిత్యాహురాద్వాదశాన్మాసాత్ చ రా

ఎనిమిదవ మాసము గడచి పైన యొకరోజు జరిగినను తొమ్మిదవమాసముగా తొమ్మిదవనెలగా పరిగణింపబడును యిట్టిది ప్రసవకాలము యిట్లుపన్నెండవనెలవఱకును ప్రసవకాలము చెప్పబడినది దీనికి కారణము గర్భధారణమొదలు ప్రసవాంతముగల మధ్యకాలమున సరియగు నాహారవిహారములను లక్ష్యము జేయకపోవుటయే యింతకాలము గర్భవిచ్ఛిన్నము నకాలప్రసవము సంభవించుచుండును

శ్లో॥ ఆహారమాప్నోల యదా సగర్భః
శోషం సమాప్నోల పరిప్లుతం వా
తం స్త్రీప్రసూతే సుచిరేణగర్భం
పుష్టోయదా వర్షగణైరపి స్యాత్ చ శ్లో॥

విషమాహార విహారములచే గర్భమునందలి పిండమునకు సరిగా నాహారరసము [illegible] శోషించినగాని ఒకవేళ బాధించుట (గర్భస్రావమగుట) గాని సంభవించును యీయాహారవిహార వ్యత్యాసములచే నేరోగప్పుడు యీ ప్రసవించుట [illegible] యొదల కొన్నిసంవత్సరములు గర్భము ధరించబడి యుండుట యిట్టితో ప్రసవించుటయు తటస్థించును

ఇంతవలన స్త్రీలు [illegible] వల [illegible] అందుచేత (ముట్టుడుగున) [illegible] గర్భధారణకాలము పెంపునియు.

హైదరాబాదు శ్రీమదుగ్రతర నిజాం ప్రభుత్వము

తెలంగాణాలో బరాయిందా యుంచిన కిస్తుల మాఫీ

క్రొత్త భూమికొస్తుల నిర్ణయమును ఆపియుంచుట

ఖరీఫు పంట కిస్తులో రూపాయికి రెండణాలమాఫీ

౧౩౪౪ ఫ. ఆదాయ వ్యయముల అంచనా

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారికి ౧౩౪౩ ఫసలీలో ఆదాయవ్యయములు ఎంతఅని అంచనా లెక్కలను తెలుపు పత్రమును ఆర్థిక శాఖామాత్యవర్యులగు సర్ అక్బర్ హైదరి గారు తయారుచేసినారు.

అసఫ్ జాహీ ప్రస్తుతము నిజాం రాష్ట్రపు ఆదాయవ్యయముల అంచనా వేయు పద్ధతి సూక్ష్మముగా తెలుపబడినది. ఈ పద్ధతి ప్రకారము మూడు సంవత్సరములకు ఒకసారి పత్రము తయారుచేయవలసి యుండును. ౧౩౪౩ ఫ. బడ్జెటు యొక్క మూడు సంవత్సరముల కాలములో కడపటిది.

అంచనా పద్ధతిని వివరించిన తర్వాత అంచనా వేయునప్పుడు ౧౩౪౧ ఫసలీకిని ౧౩౪౨ ఫసలీకిని ఆదాయవ్యయము లెంతయు ఊహింపబడినవో అవియును యథార్థముగా ఎంత అయినవో తెలుపబడినది. ౧౩౪౧కి ఆదాయము ౭౫౪౩౭౦౦౦ అంచనా వేయబడెను. ౭౬౭౪౭౦౦౦ యథార్థముగా వచ్చెను. అంచనా వేయబడిన ఆదాయమునుండి ౭౩౧౭౫౦౦౦ ఖర్చుకు అంగీకరింపబడెను. అయితే అందులో ౭౦౪౨౩౦౦౦ మాత్రము ఖర్చుఅయ్యెను, ముందు సంవత్సరములలో మిగుల్చు కొన్న మొత్తము నుండియు యితరఫండులనుండియు చేయబడి ఖర్చునుకూడ కలుపుకొన్నచో ౭౭౫౧౦౦౦౦ అగును.

౧౩౪౨ కు ౭౦౧౪౨౦౦౦ ఆదాయము అంచనావేయబడెను. వ్యయము ౭౪౮౩౮౦౦౦ అయితే నిజముగా వచ్చిన ఆదాయము ౭౧౧౧౪౦౦ వ్యయము మొత్తము ౭౨౫౦౨౦౦౦ ఇది కాక మునుపు సంవత్సరములలో నానా ప్రభుత్వశాఖలు మిగుల్చుకొన్న ద్రవ్యమునుండి ఖర్చు అంకెలు ప్రత్యేకముగా చూపబడినవి.

తర్వాత ౧౩౪౩ ఫ. ఆదాయవ్యయముల అంచనా వివరింపబడినది. అందలి ముఖ్యాంశములు గమనింపదగినవి. ఈ సంవత్సరము ౭౪౭౯౫౦౦౦ ఆదాయమున్ను ౭౫౪౮౪౦౦౦ వ్యయమున్ను అంచనా వేయబడినది. పన్నులను ఎక్కువచేయుట గాని, వివిధ ప్రభుత్వశాఖల విధులను తగ్గించుట గాని లేక యే ఆదాయమునను వ్యయమును తగ్గినట్లు చూపబడినవి. మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు సంతోషముతో నున్నారని చెప్పుచు ఆర్థిక శాఖామాత్యవర్యులిట్లు వ్రాయుచున్నారు —

"మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారు వ్యవసాయదారుల క్షేమమునుగూర్చి ఎప్పటివలె నేచాలా శ్రద్ధతో నున్నారు ౧౩౪౧ లో తెలంగాణాలో అబీకిస్తు విషయములోను, మరట్వాడాలో ఖరీఫు కిస్తు విషయములోను, ఆ జిల్లా ఈ జిల్లా అను భేదము చూపక అన్ని జిల్లాలకు చాలాభాగము ప్రత్యేకముగా మాఫీచేయబడెను అందువల్ల సుమారు ౩౭ లక్షల భారము తగ్గెను. తెలంగాణాలో అబీకిస్తు విషయములో తీసివేయబడిన నాల్గవభాగము భారము ౧౩౪౩ ఫ. తో అంతమగు సంవత్సరములో బరాయిందాగా ఉంచబడెను. అది యిప్పుడు పూర్తిగా మాఫీ చేయబడుచున్నది. ఇందువల్ల రూ ౧౮౭౫౦౦౦ ల భారము తగ్గును. పోయిన మూడుసంవత్సరములలో గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో వర్షములులేక నష్టము కలిగెను. అందువల్ల మెట్టపైరుల విషయమున కిస్తులు ప్రత్యేకముగా బరాయిందా ఉంచబడెను. ఆ బరాయిందా మొత్తమిప్పుడు రూ ౫౫౫౦౦౦ సాధారణ పరిస్థితులలో తర్వాత పంటల పరిస్థితులనుగూర్చి ఆలోచించునప్పుడు జరిగిపోయిన రెండేండ్ల బరాయిందాయు కూడ లెక్కకు రావలసి యుండును. అయినను యిప్పుడుండు విపరీతార్థిక పరిస్థితులలో ఆ మొత్తము సంతయు వెంటనే మాఫీచేసి ఇకముందు ఆ మొత్తము చెల్లింపవలసి వచ్చునేమో యను భయమును రైతులకు లేకుండ జేయుటకు తీర్మానింపనైనది. ౫ తాలూకాలలో కిస్తులను సంవత్సరమునకు రూ ౬౨౬౦౦౦ లు హెచ్చించుటకు తలపెట్టియుండి ఆర్థిక దుస్థితి యని హెచ్చుదల చేయుమాటను నిల్పియుంచిరని ౧౩౪౧ వ ఆదాయవ్యయముల అంచనాలో తెలుపబడెను. ఇప్పుడును అది అట్లేయున్నది. అందువల్ల ౧౯ తాలూకాలలో కిస్తుల మార్పు ఆచరణలోకి తేబడలేదు. ఆ మార్పులనే అమలుపరిచియుండుచో సంవత్సరమునకు ౭ మొదలు ౮ లక్షల రూపాయల భూమిపన్ను వసూలు చేయవలసియుండెను.

ఆదాయ వ్యయములకు ఏలాటి బాధలేకుండ ఈ చెప్పిన విధముల సహాయము చేయగల్గినది చాలావరకు ఈమధ్య జరిగిన మంచి వర్షములవల్ల చెఱువుల ఆదాయము తృప్తికరమైనది. మత్తికొన్ని దూరపు సహాయములను సంగ్రహముగా పేర్కొనినచో గతసంవత్సరములో ప్రతి సంవత్సరము హెచ్చుతక్కువలకంటె అధికముగాతకావీలు ఈయబడెను. వాటి మొత్తము రూ ౮౦౦౦౦౦ లు ఈమధ్యనే మొదలైన బుతువునకుగాను అదేవిధముగా రూ ౭ లక్షల రూపాయలు ఈయబడినవి. అవసరముండుటచేత ఇంకా ఎక్కువ ఈయబడును. అభివృద్ధి పొందవలసియున్న పంటకాల్వల ప్రాజెక్టులకు ఉపయోగించుటకని ప్రత్యేకపు తకావి అప్పులీయబడినవి. రైతులు యిప్పటికంటె ఎక్కువకాలము నిలిపియుంచి ధరలు అనుకూలమైనప్పుడు తమధాన్యములను అమ్ముకొనుటకు గాను కిస్తుల చెల్లించు తాఖీదులు మార్చబడినవి. వస్తువుల ధరలు విపరీతముగా మారుటవలన రైతులకుగాని ప్రభుత్వమునకుగాని నష్టము కలుగకుండుటకై కరోడ్గిరి సుంకములు పరిశీలింపబడుచుండెను. అజూరు ౧౩౪౨ ఫ నుండి చౌకగావచ్చు రకములు దప్పించి తక్కిన తిండి ధాన్యముల దిగుమతులపై సుంకము విధించి గ్రామప్రమండలి రైతులకు కొంతవరకు రక్షణ యొసగబడినది. ఈ సుంకమువల్ల సుమారు మొదటి ౧౦ నెలలలో రెండులక్షల రూపాయలు వచ్చినవి.

మంచికాలమువచ్చు సూచనలు కనబడుచున్నవి. అయినను మూలకేంద్రమునుండి వచ్చి కలవరపెట్టుచున్న ఆర్థిక దుస్థితిని వెంటనే నిర్మూలించుట అసాధ్యము. అట్టి అనుకూలమైన మార్పు ఏర్పడి కలుగువరకు ఆ మార్పువల్ల లాభమును రైతు అనుభవింపగలుగుటకై మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు, మొత్తముమీద పరిస్థితులన్నిటిని విచారించి, పోయిన రెండుఋతువులలో అబీకిస్తులో తగ్గించిన భారమును ముందుగా ప్రకటించినట్లు మాఫీగా యుంచుటకు తీర్మానించినారు. మరియు అన్ని జిల్లాలలో ఖరీఫు పంటకు నూటికో ౧౨½ చొప్పున లేక ౧ రూపాయిలో రెండణాల లెక్కన మొత్తముగా భారము తగ్గించుటకున్ను తీర్మానింపనైనది. ఈ తగ్గింపువలన మొత్తము సుమారు రూ ౨౭౫౦౦౦౦ లు కావచ్చును ఇది చాలాభారము తీసివేయగలదు. ఇం

దువల్ల రైతుకు స్థైర్యముకల్గి మంచికాలము వచ్చుటకు ముందు తెల్లిత్తిని చక్కబఱచుకొనుటకు వీలుకల్గునని హి. మ. ఎ. నిజాం ప్రభుత్వమువారు నమ్ముచున్నారు.”

గతసంవత్సరముల నిల్వలగడ్డి ౧౪౮—౦౦౦ ఉన్నవి. కరువు నివారణకై యిదియు పశువులకై దుర్గములనుండియు ౪౬—౬౦౦౦ గుర్రపు గడ్డి కొనుటకై ద్రవ్యము ప్రత్యేకింపబడినవి. ఇందువల్ల పశువుల మేతకు ...

... అంచనాలు. పెట్టుబడిగా ఎక్కువగా రైల్వే నిర్మాణముకొఱకును పంటకాల్వల నిర్మాణముకొఱకును ద్రవ్యము ఎత్తిపెట్టబడినది

రాజ్యము ... ప్రభుత్వము యొక్క ఆర్థికస్థితి ఎప్పటివలె దృఢముగానున్నదని చెప్పుచు హైదరాబాదు ఉత్తమ ఆర్థిక స్థితి ... రాజ్యము ... ఇప్పుడు దానివిలువ రూ. ... లు, తీర్పవలసిన అప్పులు ... మిగిలియున్నవి సంవత్సరమునకు నూటికి రూ ౪ వడ్డీని యిచ్చుచూ అప్పుల విలువ రూ ... కొట్టి భూములేమి ... కరువు రిజర్వు ... లక్షలున్నవి. దానిలో ఒక భాగము కరువు జిల్లాలలో ... ఉపయోగింపబడుచున్నది ... ఫసలీలో ప్రారంభమైన ... బావులు త్రవ్వి బాగుచేయింపబడెను. ... ఫసలి అఖరున ... బావులు నిర్మింపబడుచుండెను. పరిశ్రమల రిజర్వునుండి చిన్న పరిశ్రమలకును పెద్దపరిశ్రమలకును అప్పులరూపముగా సహాయము చేయబడును. కాబట్టి రిజర్వు ... ఉన్నది” ప్రభుత్వమువారు స్వాధీనము చేసికొని ... రైల్వే ... రిజర్వు ... ఉండెను

రైల్వేల విషయములో హైదరాబాదు ఇట్లు చెప్పుచున్నారు. ... రైల్వే ప్రయాణములను కలిపి ... హైదరాబాదు ప్రోత్సహించినది. ... జిల్లాలలోను నగరములోను మోటారు సర్వీసు ఏర్పాటుచేయుటకై ... ఖర్చుచేయబడినవి ... సంవత్సరములో ... లక్షల ఖర్చు చేయబడినది. ఈ మోటారు సర్వీసువల్ల వచ్చుఆదాయము ... సంతోషకరమేగాక పెట్టుబడిమీద వడ్డీని ... మొదలగు సామానులు ... తరుగుదలవల్ల కలుగునష్టము పూర్తిచేయుటకు ద్రవ్యము చెల్లించుటకు ... అంతేగాక ప్రజలకు చౌకగా క్రమముగా సుఖమైన ప్రయాణపు సౌకర్యములను ముఖ్యముగా జిల్లాలలో సమకూర్చుచున్నది”

... మారకము నిశ్చితమైన హద్దులలో నుంచుటకుగాను ఉంచబడు రిజర్వులో మొత్తము ... కలదు. కాగితపు నోట్లకుగాను ఉంచబడిన రిజర్వులో ... అప్పుపత్రములున్నవి గలవు. ఇప్పుడు ... విలువగల నోట్లు చలామణిలో నున్నవి.

„ఇంతవరకు ఆదాయవ్యయముల ... ప్రజలపై ఎక్కువపన్ను విధింపకుండనే ఆర్థిక మన్ద్యస్థితిచే బాధింపబడిన ఆదాయముతో ... స్వస్థమైన స్థితిలో నుంచుటకు ... విషయము విచిత్రముగ దోపవచ్చును ... కారణములను వివరించినాము. ... ఆర్థికమైన ... విషయమున ... రోడ్లు, రైల్వేలు మొదలైన ... ఖర్చుపెట్టక ... కొలది సమయము ... ప్రధ ... ముఖ్యము ... సంరక్షింపబడెను

శ్రీ ... లాల్ నారాయణ జీ ... సద్వ్యాపారము

... హైదరాబాదు

మావద్ద ... అత్తరులు ... అమ్మబడును.

ప్రభువుగారికి కృతజ్ఞతాసభ-ప్రచండమైన ముల్కీల సమావేశము

హైదరాబాదు రొట్టె హైదరాబాదీలకే జీర్ణమగును

——రాజా ధూండీరాజా బహద్దరు

ముల్కీ సమస్యలో ఇతరులు జోక్యము కలిగించుకొనుట అధిక ప్రసంగము

——డా॥ మిర్జా హుసేన్

ముల్కీలకు తమ దేశమునందు క్షేమ గైర్ముల్కీల కెందుకొందును

——హుమాయూన్ మిర్జాసాహెబ్

తాను ఉపవసించి యితరుల కడుపునింపుట యేమిధర్మము

——అధ్యక్షులు షంషీర్ జంగు గారు

అజూరు ౧౦ వ తేది ఆదివారము సాయంకాలము సరిగా వాల్గున్నర గంటలకు కాచిగూడ వద్దనుండు సినిమాలో నవాబ్ షంషీర్ జంగ్ బహదర్ గారి యాజమాన్యమున హైదరాబాదు రాష్ట్రపు ముల్కీలు తమ యభివృద్ధికై గావింపబడిన ఫర్మానను సాధారణముగా చేపట్టిన మ. ఘ. వ. నిజాం ప్రభువు గారికి తమ కృతజ్ఞతను వెల్లడించుటకై గొప్పసభ గావింపబడెను. సుమారు రెండువేలమంది వచ్చియుండిరి. సభలో సుప్రసిద్ధులైన రాష్ట్రీయులు ఉపన్యాసము లిచ్చిరి. అందిద్దరు దేశమునకు తూడా నుపన్యసించిరి. అధ్యక్షులవారు ఈక్రింది విధముగా నుపన్యసించిరి—

అధ్యక్షోపన్యాసము

అయ్యలారా!

ఈ సభకు నన్నధ్యక్షునిగా నెన్నుకొనుట నాయదృష్ట విశేషము. అందుకై మీకు నా కృతజ్ఞతను వెల్లడించుచున్నాను. మీరందరు ఎఱిగినట్లుగా ఈసభ శ్రీ ప్రభువుగారికి కృతజ్ఞతను వెల్లడించుటకై గావింపబడినట్టిది. ఏలికయెడ విశ్వాసపాత్రత, ప్రాణార్పణము, హైదరాబాదీయులలో పురాతనకాలము నుండియు నెలకొనియున్న గుణవిశేషము. మరియు సాంఘిక జీవనములో ఇది ముఖ్యగుణమై యున్నది. మనలో ప్రతివ్యక్తి యుతని ఏలికయెడ తన విచక్షణతో రాజభక్తి చూపించుచున్నాడు. కాని అనేక కారణములచేత మనము మన భావములను ప్రకటించుటకు అవకాశము దొరకుటలేదు. నిజాంగారి ఫర్మాను రాష్ట్రీయులలో ఉత్సాహమును ఉప్పొంగజేసినది. ఈ ఫర్మాను బయలుదేరి రెండుమాసములైనను ఇంతకు పూర్వము నిశ్చయించిన మీటింగులలో ఒకసభ జరిగియుండినను, మరల ఈసభను అత్యంతోత్సాహముతో చేయుట జూడ దేశములో ఈ ఫర్మాను చాలా ఆరోగ్యకరమైనట్టి సంచలనము కల్గించినది. వాకిఫర్మానులో దివ్యసందేశము కన్పించుచున్నది. మొదటికారణమేమన ఈ ఫర్మాను రాష్ట్రములో అత్యంత ఆవశ్యకమైన సమయములో బయలుదేరినది. అట్లుకాకుండిన పరిస్థితి యెట్లుండునో చెప్పవీలుకాదు.

ఈ ఫర్మాను సంఘములోని తీక్ష్ణమైన మార్పులను మంచిమార్గములో నడిపినది. వీరశక్తులు మాయమైయుండెనో అవినాశీనముగా చేయబడినవి. మరియు, అన్నిటికన్న ముఖ్యమైన విషయమేమన నిరాశనుండి ఆశాంకురము బయలుదేరినది. ఈ ఫర్మానుయొక్క రెండవ విశేషమేమన హైదరాబాదు యొక్క సమస్తానికి రాజకీయ సాంఘిక సమస్యలలో జీవనము ఉద్భవిల్లుచున్నది.

ఈ ఫర్మానుయొక్క లాభములను గురించి ముచ్చటించుటకు పూర్వము యుదిఫర్మానులో సూచించినట్లు అశాంతి నిర్మూలించు మార్గములనుగురించి చూపించవలసియున్నది. నిజాంగారి అభిప్రాయము అట్టిఅశాంతిల మనదేశములో ఉండకూడదనియే యున్నది. కావున దీనిని మనము ప్రాజ్ఞ్యమైన దానిగా భావింపవలెను.

ఈసభయొక్క ఉద్దేశ్యము నిజాం గారికి కృతజ్ఞత తెల్పుటయై యున్నది. మనము ప్రభుత్వమునకు ఎట్లు సహాయము చేయగలము అను ప్రశ్న ముఖ్యమైనది. ఈకాలము జనులలో అశాంతి ప్రబలియున్నది. కావున ఈ అశాంతికి కారణములను వాటిని నిర్మూలించుటకు మార్గములను ప్రభుత్వము చూపవలసినదై యున్నది. ఫర్మానులోని ముఖ్యాంశములు గమనింపవలసినవేమనగా దేశసేవ రాష్ట్రీయులయొక్క స్వత్వమును విధియునై యున్నవి. దేశముయొక్క క్షేమము దానిని రక్షించుమార్గము ముల్కీలయొద్దనే గలదు. దేశమునకు విశ్వాసపూరితమైన సేవజేయుట రాష్ట్రీయులయందే కలదు. ఇప్పుడు హిందూస్థానమందు క్రొత్త క్రొత్త మార్పులు కలుగుచున్నవి. అట్టిచో మనమిప్పుడు మనవిధిని గమనింపకుండిన వెనుకబడిన వారమగుదుము. హిందూస్థాన మొక గొప్పఖండము. అందలి ప్రతిరాష్ట్రమున్ను ప్రత్యేకలక్షణములు గల్గియున్నది. ఈరాష్ట్రములలో నానాభాషలు మతములు యుండినను ప్రతిదానియందును సామాన్యధర్మ మొకటి గలదు. అదేప్రకారము హైదరాబాదు వారికిని హిందూ ముసల్మాను క్రైస్తవ పార్సీ మతభేదములుండినను ప్రత్యేకవిజ్ఞాన మొకటి గలదు. దీనిని సంరక్షించుకొనుట మన విధియైయున్నది. దేశసేవయనగా కేవలము సర్కారీ నౌకరీలు చేయుటయేగాదు. మనయొక్క దేశము, యజమానివారియొక్క సేవయు దేశముయొక్క ప్రతిజీవిత శాఖయందును సేవజేయుటయు అయియున్నది. ఈసేవయందు మనము ఇతరులయొక్క అభిప్రాయము తీసికొనవచ్చును. కాని ఎల్లప్పటికిని ఇతరులపై ఆధారపడరాదు. మనకును అవకాశములు కల్పించుట సర్కారువారి విధియై యున్నది. అందువలనే ప్రభువుగారును ఫర్మానునందు ఈ విషయమును సూచించియున్నారు. దేశముయొక్క సంపద నుండి లాభము పొందుటకు దేశీయులకే హక్కుకలదు. ఇంగ్లీషువారియందు దాతృత్వము అంటనే ప్రారంభమగునను సామెతయున్నది. ప్రతివ్యక్తియు మొదట తనపంగతి జూచుకొని తర్వాత తన యిరుగుపొరుగువారి సహాయార్థము ప్రవర్తించును. తాను తిండిలేక మలమలమాడి యితరుల కడుపు నింపుట బహుశా ఋషుల లక్షణమై యుండును. ఏదేశమందును దేశముయొక్క ఉద్యోగములపై యితరులయొక్క అధికారము ఉండుట కానరాదు. ప్రతిదేశమును తనకనుకూలమగు స్వాతంత్ర్యముగా నున్నది. దేశముయొక్క ఆకాంక్షనుబట్టి కేవలము ముల్కీలకు ఉద్యోగము లిచ్చుటయుండదు. వ్యవసాయము వ్యాపారము పరిశ్రమలు ఇవన్నియుకూడా ముల్కీల ఆధీనమందే యుండవలెను. బ్రిటిషు హిందూస్థానమందును ప్రతిరాష్ట్రములోను ఇదే పద్ధతిపై నడుపబడుచున్నది. కావున ముల్కీలు ప్రతిశాఖయందును జోరబడవలెను. కాని ఎట్టిస్వార్థముతో నుండకూడదు. ఈ ఫర్మాను ముల్కీలయొక్క మాగ్నకార్టా అనినట్లయిన అతిశయోక్తి గానేరదు. ప్రతి ముల్కీయొక్క హృదయము నందు అశలు ఉత్పత్తియైనవి. ముల్కీలు ఈఫర్మాను విషయములో కృతజ్ఞతను తెల్పుటకై ఒకటి రెండు సభలు మాత్రమే జరిపినందున వారు దీని ప్రాముఖ్యతను గుర్తింపనివారని ఎంచగూడదు. ఎందుకనగా సభలు చేయుటకు అనుజ్ఞ బడయుటకై అత్యంతమైన శ్రమ కలుగుచున్నది. ఈశ్రమకోర్చి నెలవుపొందుటకు ప్రతివానికి అవకాశము లేదు. కాబట్టి వేరువేరు సభలు చేయుటకుమారుగా ఈసభయే అందరిపక్షమున చేయబడుచున్నది. ఇటువంటి శక్తిమంతమైన ఫర్మాను వచ్చిన తర్వాతకూడ పూర్వమువలెనే ముల్కీలహక్కులు నాశనము చేయబడినట్లైన అది మనదేశ దురదృష్టమని ఎంచవలసినది. ఈ ఉపన్యాసము ముగించుటకు పూర్వము మనయొక్క రాజుగారి గుణములనుగూర్చి మనవి చేయవలసి యున్నది. మన ప్రభువుగారు ప్రజానురంజకులు విద్యావ్యాపకమును వ్యవసాయాభివృద్ధిని ప్రజాశాఖయందును అభివృద్ధిని కావించియున్నారు. అని మనవి చేయుచున్నాను.

మౌ॥ షౌకతలీగారి సందేశము

నిన్నటి ముల్కీల కృతజ్ఞతాసభకు మౌలానా షౌకతలీగారిట్లు సందేశము అసోషియేటెడ్ ప్రెస్సుద్వారా పంపినారు. అది సభలో చదువబడెను.

ఈఫర్మాను మ. ఘ. వ. నిజాము ప్రభువుగారి యొక్క ప్రజానురంజక ముఖ్యచిహ్నము. హైదరాబాదు రాష్ట్రమును ఆసఫ్‌జాహి వంశీయులు సంపాదించియుండిరి. దీని గౌరవమును హరించుటకు కెన్నియో ప్రయత్నములు చేయబడినను పరిపాలకులు రాష్ట్ర గౌరవమును కాపాడుచు వచ్చిరి. హైదరాబాదులోని ప్రతి తెలివిగలవాని విధి యేమన నిజాం ప్రభువుగారి సాక్ష్యపరిపాలన చేయవలెను. ప్రతి దేశీయరాజుతో నేను మొట్టమొదలు చెప్పుట యేమన తాము తమ ప్రజల మేలును గురించి శ్రద్ధ వహింపవలెను. మరియు తమ రాజ్యముయొక్క సేవచేయుటయందు వారికి ప్రోత్సాహము సహాయము కలిగింపవలెను.


అన్నియుద్యోగములందును ముల్కీల నియామకము కావలెను.

ఒకవేళ తగిన ముల్కీలు దొరకనట్లైన గైర్ముల్కీలను పిలువింపవచ్చును. ఇప్పుడు నిజాంప్రభువుగారు తమ యధికారమును సంపూర్ణముగా చెలాయించు కాలము వచ్చినది. ఎందుకన హైదరాబాదురాష్ట్రము యభివృద్ధి నొందవలసి యున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారు నిజాంగారివంటి యుత్తమ ప్రభువులపై విశ్వాసముంచి వారి సంస్థానమందు దఖలు ఇచ్చుట మానుకొనవలసి యున్నది.

మహారాజా కిషన్ ప్రసాదు బహద్దరుగారి యుద్యోగ పరిమితి పూర్తి యగుచున్నది. మనవారి స్థానములో మంచి ముల్కీని నియమింపవలెను. ఒకవేళ ఒయటివారి యవసరమున్నచో అలహాబాదు మీరుమజలిసుగారగు సర్ షాహ్ సులేమాన్‌గారిని నియమింపవలెను. నిజాం ప్రభువుగారు ముల్కీ ఫర్మానుకు ప్రతి ముసల్మానును తోడ్పడవలెను. ముల్కీలు తమ యార్థిక స్థితిని వృద్ధిపరచుకొనవలెను. ముల్కీ గైర్ముల్కీవాదము ఇకమీదట అంతరించవలసినదే.

గోలకొండ పత్రిక
(శ్రీముఖనామ సం॥ ఆశ్వయుజ బ॥ ౧౨
సోమవారము

రైతుల మొఱ సాఫల్యము



వేరొకచోట ప్రకటింపబడియున్న ౧౩౪౩ వ ఫ. ఆయవ్యయముల అంచనా పత్రభాగములు మ. ఘ. వ. నిజాంరాష్ట్రముయొక్క వ్యవసాయదారులకు సంతోషము కలిగింపగలవు. ప్రభుత్వమువారికి వారు గావించుకొన్న మొఱలు ఎప్పటికైనను సఫలము కాగలవను ధైర్యము వారికొక క్రొత్త ధైర్యము కలిగింపగలదు. ప్రపంచము నంతటిని వేధించుచున్న ఆర్థికదుస్థితివలన ధాన్యములధరలు విపరీతముగా తగ్గియుండుటచే ఎప్పుడో మంచికాలములో విధింపబడినవై యిప్పటికిని మాఅని భూమిశిస్తులను చెల్లింపజాలక యిడుమలపాలగుచున్న రైతులకు కిస్తీల భారము తగ్గింపబడిన రీతి ఆయవ్యయ పత్రములో వివరింపబడి యున్నది.

తీరు ౧౩౪౩ ఫ తో అంతమగు సంవత్సరములో తెలంగాణాలో బకాయిందాగా యుంచబడిన నాల్గవభాగపు ఆబీకిస్తు యిప్పుడు మాఫీచేయబడినది. రాయచూరు గుల్బర్గాలలో గత మూడువత్సరములలో వర్షములు లేనందువలన కల్గినకొరతను దీర్చుటకై మెట్టభూముల పంటలవిషయములో ప్రత్యేకముగా రూ ౫౫౦౦౦౦ బకాయిందా మంజూరి చేయబడెను. ఇప్పుడు ఆ మొత్తమంతయు మాఫీచేయుటకు తీర్మానింపబడినది ఇంతేకాక మంచికాలము వచ్చుటకు ముందుసర్వసిద్ధముగానుండి దానిననుభవించినట్టి లాభము రైతులందరు పొందవలయునను అభిప్రాయముతో గడచిన రెండు ఆబీపంటల విషయములో తగ్గించియుండిన భారమును మాఫీగా లెక్కించుటకును మఱియు రూపాయకు రెండణాల చొప్పున జిల్లాల భేదము చేయక అన్ని జిల్లాలలోను ఖరీఫుపంట విషయములో భారము తగ్గించుటకును మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు తీర్మానించినారు

భూమిపన్ను భారము తగ్గించుటచేతనేగాక ఇతరవిధములకూడ రైతులకు ప్రభుత్వమువారు సహాయము చేయుచున్నారు. ప్రస్తుతము రూ [illegible] లు తకావి [illegible] ప్రత్యేకముగా నియమించినది. అ [illegible] సహాయము చేయదలచి యున్నారు ధాన్యమును మంచిధర పడినప్పుడమ్మి వ్యవసాయదార్లు తగినంత లాభము పొందుటకై కిస్తీలుకట్టుకాలము మార్చబడినది ఈవిధముగ కష్టకాలములో తమ రైతుల భారమును తగ్గించిన మ ఘ వ నిజాంప్రభుత్వమువారి ఔదార్యము ప్రశంసనీయము ఏరాష్ట్రముయొక్కగాని శాశ్వతాభివృద్ధికి రైతు యొక్క క్షేమము ముఖ్యావసరము అట్టిరైతు మన సంస్థానములో అంగరికంటె ఎక్కువ భారహీనుడైయున్నాడు. ఆభారము ఆర్థికదుస్థితివలన ద్విగుణీకృతమయ్యెను. ౧౩౪౧ ఫ లోను ౧౩౪౨ ఫ లోను భూమిశిస్తును తగ్గింపవలెనని మొఱలు వ్యవసాయదారులనుండి ప్రభుత్వమునకు నివేదింపబడెను. విద్యావిహీనుడగు రైతు ఇట్టి మొఱలకు తెగించుట వారి రాజభక్తితో పాటు వారి కష్టముయొక్క ఆధిక్యమునుగూడ తెల్పుచున్నది. ఇట్టి సమయములో అటువంటి రైతులకు ప్రభుత్వమువారు సహాయము చేసి వ్యవసాయదారులకును తమకును మధ్య ప్రేమబంధమును దిట్టము చేసినవారైనారు.

ఇంతవరకు భూమ్యాదాయమునకు సంబంధించిన విషయము. ఆయవ్యయపు అంచనా పత్రమందలి ఇతర విషయములను మరియొకసారి చర్చించెదము. ప్రస్తుతము మాత్రము ఒక విషయమును చెప్పవలసియున్నది. ఈపత్రము మాకు చేరిననాడే దానిపై విమర్శ బ్రిటిషు యిండియానుండి వచ్చిన ఒకపత్రికలో ప్రచురింపబడియుండెను. నిజాంప్రభుత్వముయొక్క ఆయవ్యయములు తెలిసికొనవలెనను తొందర నిజాం రాష్ట్రీయులకా ఎక్కువగానుండునది లేక బ్రిటిషుయిండియావారికా? మాకు ఆపత్రమును ఇప్పటికంటె ముందుగా పంపియుండినచో మేము బ్రిటిషు యిండియా పత్రికలకంటె ముందే అందలి ముఖ్య విషయములను ఉన్నదియున్నట్లు రాష్ట్రీయులకు తెలిపియుండెడివారముకదా! ఈవిషయమున బాధ్యులైనవారు ఇంకమీదట రాష్ట్రీయపత్రికలపై నిట్టి యుపేక్షను చూపకుందురుగాక

కరింభాయి మిల్లులగూర్చి అలజడి

కొన్నిరోజులనుండి కరింభాయి మిల్లులగూర్చి అలజడి బయలుదేరినది. ఈఅలజడి ముఖ్యముగా ఇండియాలో ప్రధాన వ్యాపారస్థలమగు బొంబాయిలో తాండవమాడుచున్నది. ఆమిల్లులవాటాలు అమ్ముడుపోవుటలేదని ప్రజలకు తెలిసినది. ఈ మిల్లుల మొత్తము పెట్టుబడి రకోట్ల రూపాయలు గలవు. పెట్టుబడిదారులలో చాలామంది మధ్యరకపువారు. వారి ఆశలు ఇప్పుడు సంశయస్థితికి వచ్చినవి. దీనికంతయు కారణము కొన్ని వదంతులు. ఆవదంతు లిట్లున్నవి. ఇందోరు మాల్వామిల్లులలో మేనేజింగుఏజంట్లు డిపాజిట్లనుండి ౮౦ లక్షల రూపాయలను ఆమిల్లులకోసముగాక యితరపనులకు వినియోగించినారట. అదేవిధముగ ౧౫ మొదలు ౧౬ లక్షలవరకు ఉస్మానాషాహి మిల్లులలోగూడ కాజేయబడినదట. ఇట్లే గుడ్డలనమ్మగావచ్చిన ద్రవ్యమునుండి ౭ లక్షల రూపాయలు సంగ్రహింపబడెనట ఇంతేగాక కరింభాయిగారి [illegible] వద్ద డిపాజి[illegible] రూ [illegible] లు అం[illegible] యుకలిసి ఒకకోటి [illegible] పోయినంతే జమచే[illegible] కాని గత వారములలో వాటాదార్లుగాని డిపాజిటుదారులుగాని [illegible] తమ ద్రవ్యములో [illegible] పొందగల్గియుండలేదు

ప్రజల న్యాయ్యమైన హక్కులు

మ ఘ వ నిజాంగారి ఫర్మానులు

శ్రీమతి సరోజినిదేవి సందేశము

మ ఘ వ. నిజాంప్రభువుగారు తమప్రజలకు తమ రాష్ట్రములో వృద్ధిజెందుటకై అన్నివిధముల అనుకూలములు పొందుటకు హక్కును ఒకదానిలోను, తమ ప్రభుత్వమువారు మత విషయమున అవలంబించు సహనపద్ధతిని మరియొక దానిలోను వివరించుచు ఈ మధ్యనే రెండు ఫర్మానులనుగావించియున్నారు. ఆ ఫర్మానులకై ప్రభువుగారియెడ ప్రజల కృతజ్ఞత దెల్పుటకుగాను హైదరాబాదులో అక్టోబరు ౧౫ నాడు ఒక సభజరుగగలదు. ఆ సభను సమావేశ పరుచువారిలో అన్నితెగల ప్రజలునుగలరు.

" కృతజ్ఞతను తెల్పు నీ సమయమున నాకు సంతోషమగుచున్నది. ఈ సమయము మ. ఘ. వ. నిజాం రాష్ట్రీయుల నందరిని వర్ణభేదముగాని మత భేదముగాని లేక ఒక్కఉద్దేశ్యమునకై ఒక్కచోట చేర్పించుచున్నది.

మ. ఘ. వ. నిజాంగారు ఈ మధ్యగావించిన ఫర్మానులలో తమ ప్రజలకు తమ స్వరాష్ట్రములో సేవచేయుటకును అభివృద్ధి జెందుటకును కావలసినంత అవకాశమును అందరికంటె ముందుగా పొందు హక్కుకలదని స్పష్టముగాను చాటినారు. ఇప్పుడు ప్రజలు వారికి పూర్వమునుండి సంప్రదాయముగా వచ్చుచున్న బుద్ధి, ఐకమత్యము అను ఆదర్శములను వదలక సంస్కరించుటచేతనేగాక అందరునుకలిసి ప్రధానభారత సంస్థానమును అభివృద్ధిజ్ఞానములనువాటినిగూర్చిన నవనాగరకాభిప్రాయములకు విరోధములేకుండ వైజ్ఞానిక, సాంఘిక, రాజకీయాభివృద్ధిలో ఇండియా కంతటికి మార్గదర్శిగా జేయుటకు యత్నించి తమ తెలివిని అర్హతను నిరూపింప వలసియున్నది.

స్థానిక వార్తలు

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయము

ఈ నిలయపు గ్రంథాలయములో చేర్పబడెడి గ్రంథములను నిలయములోపల ఉంచబడిన నోటీసు బోర్డులోను, స్థానిక తెలుగు పత్రికలలో ముఖ్యమైనటువంటి గోలకొండ పత్రికలో సభ్యుల సౌకర్యార్థమై ప్రకటించుచున్నాము గాన గమనించ ప్రార్థన. నూతనముగా చేర్పబడిన గ్రంథములు.

గ్రంథముల పేర్లు

౧ రాయబారము ౨ పంజాబ్ మెయిల్ ౩ చనిపోయిన భార్య ౪ రుక్మిణి ౫ పన్నెండురాజులకథలు ౬ హేమలతాయి(?) ౭ పరిశోధన ౮ రమాసుందరి ౯ విమలత్నల(?) రూపాయలు ౧౦ అర్థరాత్రపువింత ౧౧ మానుమాత్యులు(?) ౧౨ శ్రీతులసీరామాయణము [లంకాకాండము] ౧౨ లవంగలత ౧౩ మాన సంరక్షణ ౧౪ ౧౫ మాయామయి ౨ భాగములు ౧౬ సేవాశ్రమ ౧౭ హరిజనసమస్య ౧౮ గాంధీమహాత్ముని లండను యుపన్యాసములు [౧ సం] ౧౯ పాశ్చాత్యభావప్రపంచము ౨౦ పిశాచసందర్శనము ౨౧ హిందూజీవనపథము ౨౨ సుడిగాలి ౨౩ కుంకుమబరిణ ౨౪ రుక్మ్య-ప్రజాస్వామికము ౨౫ అధినివేశ స్వరాజ్యము

పరా ౧౯౩౪ వ సం॥లో వచ్చినటువంటి "గృహలక్ష్మి", "భారతి," "ఆరోగ్యప్రకాశిక" మరియు ఉగాది సంచికలు బైండుచేయించి నిలయపు గ్రంథముల పట్టికలో చేర్పబడియున్నవి

ఇవ్విందల సీతారామరావు యం ఏ యస్ సి,
౫-౧౧-౧౯౩౪ కార్యదర్శి
సుల్తాన్ బజారు
[హైదరాబాద్ దక్కన్]

శ్రీ కృష్ణదేవరాయల ఆంధ్ర భాషానిలయ వార్షికపు ఎన్నికలు నవంబరు నెల ఆదిలో జరుగునని తెలియుచున్నది

డాక్టరు పి యల్ నారాయణరావుగారు ఐ ఎం డి ఉస్మానియా విద్యాలయ నిర్మాణ ప్రాజెక్టునకు మెడికల్ ఆఫీసరుగ నియమింపబడిరి

దయానంద అర్ధశతాబ్ద్యుత్సవము

హరిజన, సవర్ణులు చూడబోవుట

బేగంపేట కన్యాగురుకులములో చదువువారు ౨౦ మంది సౌభాగ్యవతి తారాదేవిగారి నాయకత్వమున అక్టోబరు ౮ తేది మధ్యాహ్నము అజ్మీరులో జరుగు దయానంద అర్ధశతాబ్ద్యుత్సవము చూచుటకై వెళ్లినారు పోయిన బాలికలలో హరిజనశాఖకు చెందినవారు కొందరు ధనవంతులగు సవర్ణులతో కలిసిపోయియున్నారు. వారిలో ఒక హరిజనబాలిక ప్రయాణఖర్చుకై చందాకూర్చుటకు శ్రమ పడలేదని బాజీకృష్ణారావు బి ఏ, బి ఎల్ గారు చెప్పుచున్నారు. చందాలిచ్చినవారిలో రూ ౨౦ లిచ్చిన హరిజన స్త్రీ యొకతె గలదు

దొంగతనములకై అరెస్టు

ఖాదర్ జహంగీర్, హనుమంతు అను ముగ్గురు తల్లిదండ్రులు లేనివారు ఏపనిలేక రాత్రుల్లు కాఫీ హోటళ్లలోను సినిమాలు మొదలగు చోట్లలోను కాలము గడుపుచుండగా స్థానిక సికింద్రాబాదు టౌను పోలీసువారు పోయిన ఆదివారమునాడు అరెస్టుచేసిరి సికింద్రాబాదు [illegible] అనుమానార్హుడు మార్వాడీ బంగళాలో [illegible] గంటలకు దొంగతనము జరిగినట్లును [illegible] మార్వాడీగారి [illegible] కన్నము చూచినట్లును మార్వాడీ [illegible] వెల్లడించినట్లును, [illegible] జరిగినట్లును తెలియుచున్నది అరెస్టు [illegible] [illegible]

దీపావళి

మన దేశమందు దీపావళి పండుగ అతివైభవముగా జరుపునాచారము గలదు. ప్రతికుటుంబమువారు ఎంత బీదవారైనను ద్రవ్యము వెచ్చించుచుందురు. ఈ సమయమున [illegible] ఈ సందర్భమున దేశీయ [illegible] ఉపయోగపడు మందుంచుకొనుట అవసరము. మన ఇంటి ఆడపడచులకు కట్నములను కానుకలనిచ్చి సన్మానించుపద్ధతి అమలులోనున్నది. మనదేశమందు స్త్రీలవిద్య ఎంతేని అభివృద్ధి కావలసియున్నది. దీనికి అవకాశములుగూడ గలవు. ఆంధ్రదేశమునంతకును మాతృభాషద్వారా ఉన్నతవిద్యనొసగునట్టి బాలికల ఉన్నతపాఠశాల నగరమునందున్న దొక్కటియే. ఈపాఠశాల కన్య ఆరు సంవత్సరముల ప్రాయముదై దినదినాభివృద్ధిగాంచుచున్నది. దీనియందలి విద్యార్థినులసంఖ్య సుమారు ౨౦౦ వరకైనది. మెట్రికు పరీక్షవరకు విద్యనేర్పబడుచున్నది. పూనాలోని మహిళావిశ్వవిద్యాలయముతో దీనికి సంబంధమేర్పడియున్నది. ప్రతిమాసమునకు సుమారు ౯౦౦ రూపాయిల వ్యయము గలదు. ప్రభుత్వమువారి సహాయమింకను బడయుభాగ్య మబ్బలేదు. దీని పోషకభావము దేశీయ సోదర సోదరీమణులపైన గలదు

శాశ్వతనిధి

శ్రీమతి అహల్యాబాయి మల్లన్నగారికృషిఫలితముగా లభించిన ౧౫౨౬-౧౪-౦ శాశ్వతనిధిగా నేర్పరిచి దీనిపైనవచ్చు వడ్డీఆదాయమును పాఠశాలకై వినియోగించుటకు తీర్మానింపబడినది. ఈ మూలధనమును పాఠశాలాధ్యక్షులగు శ్రీరాజా వెంకటరామారెడ్డి ఒ బి ఇ గారి [illegible] శ్రీ రఘునాథమల్ బ్యాంకరుగారి బ్యాంకులో ౧౦౦౯ సంవత్సరమునకు ౬ చొప్పున వడ్డీపైన నిలువయుంచబడినది. రఘునాథమల్ గారు విద్యాభిమానులు ఇట్టి విద్యాసంస్థలకు తోడ్పడువారు గనుక సాధారణముగా నిచ్చువడ్డీకంటె నెక్కువ వడ్డీ నిర్ణయించినారు. ఈ మూలధనమును పెంపుచేసి మాసికవ్యయమునకు సరిపోవునట్టి నికరమైన వడ్డీఆదాయము నిచ్చునట్టిదానిగా జేయు బాధ్యత దేశీయ సోదర సోదరీమణులపైన గలదు. శ్రీ రాజా ధనరాజగీర్జి బహద్దరుగారు ౨౦౦౦రూపాయిలును, శ్రీ శ్రీ మహారాణి చించోలిగారు తమచే వాగ్దత్తము చేయబడిన ౫౦౦ లో ఇదివరకు చెల్లించిన ౧౦౦ పోగా మిగత ౪౦౦ మూలధనములో జేర్పించనున్నారు. స్త్రీవిద్యాభిమానులందరు తమకు వీలున్నంతవరకు ఆంధ్రదేశమున కేకైక పుత్రికయగు "బాలికలఉన్నతపాఠశాల"కు దీపావళి సందర్భమున కానుకల నర్పించి తోడ్పడెదరుగాకయని ప్రార్థించుచున్నాము

బాలికల ఉన్నతపాఠశాల
౪౩ లక్ష్మీవిలాస్
సుల్తానుబజారు
౧౧-౧౦-౩౩

మార్గుల రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్ బి
మాడపాటి హనుమంతరావు
గౌరవ కార్యదర్శులు
బాలికల ఉన్నత పాఠశాల

హత్య జరిగిన ౩౪ యేండ్లకు విచారణ

సికింద్రాబాదు బోసు పోలీసులు బుచ్చిగాడను అతను వక్షణిని అనేదుచు ఆతని చిన్నయను తనవద్ది నెను చంపెను నేరము ను ఆరోపించి ఆతని అకేము రెండవ మేజిస్ట్రేటుగారి విచారణకు పంపిరి

చిన్నక్షపాను ఆగాలే ట్టూన బుచ్చిగాడు ఆమెను ప్రేమించు కల్పిస్తున్నాగా ఏమి కిఫ చేసిరి వాను గుచ్చుకొన్నట్లను తర్వాత ఆమె చనిపోయినట్లును పోలీసువారి వాదము నేరము ౧౯౦౧ ఆగష్టు ౧౧ నాడు జరిగెను అప్పటినుండి వద్దరి కనబడక తప్పించుకొనుచుండెను పోలీసువారు ౩౪ యేండ్ల తర్వాత నేరస్థుని ఒక రెండు దినముల క్రింద అరెష్టు చేసిరి

విచారణ చేసిన మేజిస్ట్రేటుగారియెదుట నేరస్థుడు తాను దెబ్బ వేయలేదనియు తనకును చిన్నిమగనికిని తగవులాగా నతనితోండరితో బాటు చిన్ని కత్తి ముడిచ్చినప్పుడు గాయపడు మాత్రమే తనకు తెలియుననియు చెప్పెను సాక్ష్యము హత్య చేసి ఏలదా ప్పుమున్నదని అడిగినప్పుడు బుచ్చిగాడు తన భార్య చిన్ని మగనిని క్షేమించియుండెనని చెప్పెను మేజిస్ట్రేటుగారు హత్యానేరము తొలగించి గాయము లు బాధకు నేరము మోపిరి

అఖిల భారత ప్రదర్శనపు రైలుబండి

హైదరాబాదు వస్తు ప్రదర్శనము

అఖిలభారత వస్తుప్రదర్శన రైలుబండి బొంబాయిని అక్టోబరు ౧౮ న తేది వదలు ననియు అబండిలో ఒక పెట్టె హైదరాబాదు వస్తువులకు ప్రత్యేకించబడి దనియు హైదరాబాదు సువ్వలలో నగ్గాసిన ఉద్దెశపు ముఖ్యముగా ఏర్పబడినదనియు తెలిసినది ఈసందర్భములో మహోత్సాహము వహించిన నిజాం ప్రభుత్వము వారి ము. ధనకాఖమునొ।। ఆసిస్టెంటు సెక్రెటరుఅగు సయ్యద్ అబ్దుల్ కరీంఘుసేంగారు ౧౮ది నాడు బొంబాయి ప్రభుత్వముతో పంపబడిరి డైరక్టరగు వేణుగోపాల్ పిళ్లెగారు ఆవెసందర్భమున గురువారము సాయంకాలము బొంబాయికి పోయిరి

తుంగభద్రా ప్రాజెక్టుబర్జీ ఏర్పాటు చర్చించుటకై ఢిల్లీలో జరుపబడి మహాసభ హాజరగుటకు పోయియుండిన మువ నిజాం ప్రభుత్వ ప్రతినిధులు తే ౧౨ది నాడు హైదరాబాదుకు తిరిగివచ్చిరి

అబద్ధపు వదంతులు

హైదరాబాదులో భావి పాలనామతులో గొప్పగొప్ప మార్పులు కలుగుననియు నవి యీ ప్రకారము జరుగుననియు హైమ్స్ఆఫ్ ఇండియా పత్రిక వ్రాయుచున్నది దానినే మన ఉర్దూపత్రికలు నకలుచేసినారు అదేమన

మహారాజా కిషెన్ ప్రసాదు బహద్దరుగారు తొలగింపబడుదురు వారిస్థానే నవాబు హైదర్ నవాజుజంగుగారు వత్తురు హైదరమిన నవాజుజంగుగారు తమ స్థానము గూడ నిలుపుకొని యుందురట

నవ్వాబు అమీన్ జంగుగారు పదవి తొలగుదురు వారిస్థానే నవ్వాబు మెహదియారుజంగు బహద్దరుగారు వత్తురట

నవాబు అక్బర్‌హైదరీ ఎక్కడకు పోగు కొంగిపోవుదురు వారిస్థానే రాజాబహద్దరు వేంకట్రామారెడ్డిగారని లేక అరమూదు అయ్యంగారుగాని వత్తురట

పై వన్నియు కట్టి గప్పాలని తెలియ వచ్చు చున్నది

ఇట్లు
ఒకడు

ఆశ్వయుజములో తెలుగు ఉగాది

సూర్యాపేట ప్రాంతపు చిత్రము

(ఒక విలేఖరి)

సూర్యాపేట ౨౫।౧౦।౩౪

హస్తమిక్కార్తె వెళ్లినది ఈకార్తెలో వర్షములు వానమాత్రమునకైన లేనందున జొన్న వితకములు పూర్తిగా పడి పోయెను

౧౯౩౪ వ సంవత్సరపు యిద్దెవన్న వసూలు చేసియున్నారు కాని యి తవరకు దీపపు స్తంభముల యేర్పాటు యారంభమైనలేదు ఇచ్చట చాల్స్ లీడవారే నధికముగా నివసించుచున్నారు ఇందువలన యేకొంతమందిలో తప్పయనేకులకు చాల బాధకరముగానున్నది వసూలు అయిన పన్ను వలన అంగడివీధిలో వక ఫర్లాంగు దూరము రోడ్డు వేయబడి నది

నల్లగొండ వైదిక ధర్మ పాఠశాలలో పాధ్యాయులుగా నుండిన శ్రీయుత భద్రదేవుగారు ఆ పాఠశాల పై యానందవిద్యాలయమునందు మూడు సంవత్సరములు విద్య నభ్యసించవచ్చి ప్రయాణ వ్యయము గ్రంధములు మొదలగువాని గురించి ధృవ్యము కొరకు వచ్చియుండిరి శ్రీయుతులు గవ్వా అమృతరెడ్డి వకీలు లాభిశెట్టి లింగన్నగుప్త మొండయకొండబాలొజిగారు శ్రద్ధతో రమార్కము రు ౨౦౦ చందాల్వకముగాయిచ్చిరి ఈ పద్యార్థియొక్క జన్మస్థానము నల్లగొండసమీపమున వెలశల్లి

ఈప్రాంతమున కొన్ని గ్రామములలో యిప్పుడు వ్రేపబు పూయుచుండుటచేతను మామిడి కాయుటచేతను యిచ్చటి సారేవారు తెలుగుసంవత్సరాదిపండుగ జరుపుతున్నారట అట్లయిన యీదీపావళిగురించి యేమందురో చైత్రమాసముగా వ్యవహరింతురు కాబోలు రానురాను మూఢ పూర్వాచారములచ్చి మరింత హెచ్చిపోవుచున్నది

అక్టోబరు నెలారంభమునుండి సర్కారిమోటరు కొలట్టయమును కిరాయయును మారినవి ప్రస్తుతము ప్రయాణీకులకీమార్పు చాల అనుకూలముగా నున్నది

భారత శాసన సభ

సికింద్రాబాదు విషయము

౨౩ ఏప్రిల్ వ తారీఖున సమావేశమయిన భారతశాసన నిర్మాణసభ (ఢిల్లి) యందు సికింద్రాబాదులో కొన్ని ఇండ్లను పడగొట్టు విషయమును గూర్చి ఖాన్ బహాదూరు షేక్ రాజుమొహియుద్దీను సాహెబు గారు ఎం ఎల్ ఏ ఈ క్రింది ప్రశ్నముల నడిగియున్నారు ఇది లెజిస్లేటివు ఎసెంబ్లీ డిబేట్సు సంపుటము ౪ సంచిక ౭ నందు ప్రకటితమయినది ఈ ౧౨౦౦ ౧౧౦౧ ౧౧౦ అను ప్రశ్నలకు కలిపి ఒక జవాబు అప్పచెప్పబడినది సికింద్రాబాదులో ఇండ్లను తొలగించుటకు టూరు ఫ్లాన్ సి స్కీముపని జరుగుచున్నదని గవర్న మెంటువారికి తెలియుననియు చేయుచున్నపని స్వభావమును గూర్చి సరియైన వివరములు తమవద్ద లేవనియు ఆ విషయములను గూర్చి విచారించి తెలిసికొని యిందు ప్రత్యుత్తరము మరియొకట బల్లపై నుంచబడునని యు గవర్నమెంటు పక్షమున మిస్టరు ఓ ఆర్ ఎఫ్ టోటెన్ హాంగారు జవాబు చెప్పిరి

ప్రశ్న ౧౧౦౦

(ఎ) నోటీసులు ముట్టినతేదీ లగాయతు ఒక నెల గడువులోపల తమయిండ్లను కూలగొట్టవలసినదిగా సికింద్రాబాదు కంటోన్మెంటులో సుమారు ౭౦౦ ఇండ్లకింద పరిపాలనాధికారి నోటీసులు ఇచ్చియుండుట గవర్నమెంటువారికి తెలియునా?

(బి) భారతీయులచే ఒత్తిడిగా నివసింపబడుచున్న దని చెప్పబడు కంటోన్మెంటు భాగములందు ఇరుకటములను తీసివేయవలయునను సాకుతో ఈ నోటీసులు ఇవ్వబడినవనుట నిజమేనా?

(సి) నగరసంస్కార ప్రణాళిక ననుసరించి కంటోన్మెంటు గల్లి ప్రదేశమునుండి రెండు అడుగుల వెడల్పుగల ఒక రాచబాట బొల్లారమునకు పోవు దారిలో వరానకు కలుపుటకు, నిర్మించుటకై యీ నోటీసులు ఇయ్యబడినవనుట గవర్నమెంటువారికి తెలియునా?

(డి) సుమారు ఒక మైలు పొడవునవరకు ఈ రాచబాటకు రెండు ప్రక్కల రెండు అడుగుల వెడల్పు ప్రదేశమును ఖాళీ చేయించుటయేగాక ఇండ్లను కూలగొట్టుటచేత ౭౦౦ అడుగుల వెడల్పుగల మొత్తముపొడవు సుమారు ౪౫ యకరముల విస్తీర్ణముగల ప్రదేశమును కూడా పొందుచుమున్నది, ఇట్లు ఆ ప్రదేశము ఖాళీ అయినతరువాత రాచబాటకు ఇరుప్రక్కల ౯౦ అడుగుల చొప్పునఖాళీ జాగ మిగులునని యు, దానిని నివేశ ప్రదేశములుగా విభజించి అంగీకృతమైన నమూనా ప్రకారము క్రొత్తయిండ్లు కట్టునిమిత్తము వేలమువేసి అమ్మబడునన్న పై నోటీసుల సుంకల్పమనుట నిజమేనా?

(ఇ) ఈ విధముగ ప్లాటులు విక్రయమువల్ల ౧౮ లక్షల రూపాయలు వచ్చునని కంటోన్మెంటు అధికారి అంచనా వేయుచున్నట్లు గవర్నమెంటువారికి తెలియునా?

(ఎఫ్) ఈ స్కీమును పూర్తిగ నిర్వహించుటకు ౧౨ లక్షల రూపాయలు పట్టుననియు పౌరుల ఆరోగ్యముకంటె వ్యాపారసరళికి సంబంధించిన ప్రతిపాదనయని దీనిని గూర్చి ప్రజలు భావించుచున్నారని గవర్నమెంటువారికి తెలియునా? ఇట్టి భావములను తొలగించుటకు గవర్నమెంటువారు చేయునదేమి?

(జి) ఇట్లు నిర్మూలనమునకు ఉద్దేశింపబడిన ౭౦౦ ఇండ్లలో ౨౦౦౦ కుటుంబములకు పైగా జనులు నివసించుచుండుటయు, ఈ నిర్మూలన సంబంధపు ఆజ్ఞలను కొనసాగించినచో పదివేలమంది జనులు ఇండ్లు లేనివారగుట నిజమేనా?

(హెచ్) ప్రస్తుతపు ఇండ్లను పడగొట్టిన తరువాత ఈ ౨౦౦౦ కుటుంబములు తలదాచుకొనుటకున్నూ, ఇంటివసతి కలిగియుండుటకున్నూ గవర్నమెంటువారు ఏమి ఏర్పాటుకావించియున్నారు?

(ఐ) సికింద్రాబాదులో నేటివరకు పర్ కొలను చాలా బాధాకరములని గవర్నమెంటువారికి తెలియునా? అంత గొప్పసంఖ్యగల జనమును ఎక్కడనుండి రక్షించబడుట గవర్నమెంటువారు ఎట్టిఏర్పాట్లు చేసియున్నారు?

(జె) కంటోన్మెంటు అధికారుల యాజ్ఞలననుసరించి జారీచేయబడినపరిపాలనా చార్జికోర్టులు కేసులకు సరియగు ప్లాను లయిన పనిపరుపుటకు యు నిజమేనా?

(కె) ఈ ప్రక్క ఇండ్ల యజమానులు సదరు నోటీసులు ఉపసంహరించుటకు మునుపే వెంటనే ...టీసు ప్పట్టననున్న...

తముగా నుండుటచే ఇండ్లయజమానులు చెప్పెడి అభ్యంతరములేమి? ఈ యభ్యంతరములను సర్కారువారు ఎట్లు పరిష్కారించదలచి యున్నారు?

[ఎల్] ఈ క్రొత్త బాటను వేయుటకు కంటోన్మెంటు యాక్టు ౧౯౨౪ సెక్షను ప్రకారము ఒకటో ఆధీనము కమాండింగు-ఇన్-ఛీఫ్ పరర్ కమాండుయొక్క అనుజ్ఞను సికింద్రాబాదు కంటోన్మెంటు అధికారి పొందియున్నాడా? అట్లయినచో, నోటీసులో ఈ అనుజ్ఞ తెలుపబడినదా? అట్లుకానిచో, అట్టి అనుజ్ఞ ఏల పొందియుండలేదు? అట్టి యనుజ్ఞను పొందకుండనే ఆ సెక్షను క్రింద నోటీసులు ఏల జారీ చేయబడినవి?

ప్రశ్న ౧౧౦౧

[ఎ] ఏదయినా కార్యము నిర్వహించుటకు కంటోన్మెంటు అధికారి నోటీసులు జారీచేయునప్పుడెల్లను సరిగ ఎనిమిది వారాల గడువు ఇయ్యవలయునని ఆ సెక్షను చక్కగ నిరూపించుచున్నదని గవర్నమెంటువారికి తెలియునా? ఒకయిల్లు ఖాళీచేయుటకుగాని క్రొత్తయింటికి మారుటకు గాని సామాన్య కిరాయిదారులకు ఒక నెలనుండి ఆరు నెలలవరకు కాలము పట్టుననియు కూడా గమనింపవలెనని గవర్నమెంటువారికి తెలియునా?

[బి] సికింద్రాబాదు కంటోన్మెంటులో ఇండ్ల యజమానులకు పంపిన నోటీసుల విషయములో ఒక తాత్కాలికపు ఇంటిమార్పు కాదనియు తరువాత నిర్మూలనోద్దేశముతో తట్టుబుట్టతో శాశ్వతముగా ఇంటిని వదలుటయనియు గవర్నమెంటువారు గ్రహించుచున్నారా? ఇండ్ల యజమానులు ఈ ఒకనెల గడువు నోటీసు చాలదని భావించుచుండుట గవర్నమెంటువారికి తెలియునా?

[సి] కొన్ని ఇంటి విషయములో జనులు యిండ్లలోనే తరతరాలనుండి నివసించియుండుట గవర్నమెంటువారికి తెలియునా?

ప్రశ్న ౧౧౦౨

[ఎ] సికింద్రాబాదు కంటోన్మెంటులో నిర్మూలించుటకు ఉద్దేశించిన ౭౦౦ ఇండ్లలో సెక్షను చక్కగా కట్టబడినవనియు, గాలివెలుతురు కలవనుట నిజమేనా? అట్టియిండ్లను పడగొట్టుటకు ఏల సంకల్పించబడెను? వాటివలన ఏవిధముగా జనుల యారోగ్యమునకు భంగము కలిగించును?

[బి] "హైదరాబాదు అడ్మినిష్టరు ఏరియాస్ టౌను ఇంప్రూవుమెంటులు, ౧౯౩౯" అనుపేర ప్రత్యేకశాసనము కలదనియు, అది కొన్ని ప్లానింగు స్కీములకు చెందునదనియు ఈశాసనము సికింద్రాబాదునందు అమలులో నున్నదనియు గవర్నమెంటువారికి తెలియునా?

[సి] ఈ ప్రత్యేక శాసనము ఉండగా, కంటోన్మెంట్సు యాక్టు యొక్క ౧౨౦ సెక్షను క్రిందు హెచ్చరిలేని యధికారమును వహించుటయని ఏప్రత్యేకత్వముగల ఇండ్ల యజమానులు తెలుపుకొనియుండుట నిజమేనా? కంటోన్మెంట్సు యాక్టుకంటె హైదరాబాదు అడ్మినిష్టరు ఏరియాస్ టౌను ఇంప్రూవుమెంటులు ౧౯౩౯ చట్టమును పొందుపరచిన శాసనమనుట నిజమేనా?

[డి] "హైదరాబాదు అడ్మినిష్టరు ఏరియాస్ టౌను ఇంప్రూవుమెంటులు, ౧౯౩౯ విధుల ననుసరించి ఏర్పాటయిన సికింద్రాబాదు టౌను ప్లానింగు కమిటీవారిచే ఈ స్కీము మొట్టమొదటి సూచించబడినదనుట నిజమేనా? అట్లయినచో కంటోన్మెంట్సు యాక్టు ఆశ్రయము ఏల కోరవలసి వచ్చె?

[ఇ] పడగొట్టుటకు నిశ్చయించిన ౭౦౦ ఇండ్ల కట్టిన భూమి చాల స్వల్పమనియు, అసలు జరిపులకింద లేదు, బజారుధర లకంటెను మిక్కిలి తక్కువయనియు, ఇండ్ల యజమానులు తెలుపుకొనియున్నారా?

[యఫ్] ఈ స్కీము ప్రకారము పడగొట్టబడిన యిండ్ల యజమానులకు క్రొత్తయిండ్లను కట్టుకొనుటకు క్రొత్త ప్రదేశములను చూపించినారా? ఈ ప్రదేశములు గొప్పవెలలకు ఇయ్యబడుచుండుటయు గొప్ప రేటుగల ఉండుటయు పూర్వ ధనములచే వారు వాటిని తీసికొనుటకు ఇష్టపడకుండుటయు నిజమేనా?

[జి] వేయుబోవు రాచబాటకు ఇరుప్రక్కల ౯౦ అడుగుల ఖాళీ ప్రదేశమును ఖాళీచేయించుటలో గవర్నమెంటువారి ఉద్దేశమేమి? రాచబాటకు అందు వెడల్పుల క్రొత్త యిండ్లు కట్టుటకు గవర్నమెంటువారు ఏల అభిలషించెదరు? ఇది యేవిధముగా ఆరోగ్యమును వృద్ధిపరచును?

[ఎచ్] ఈ స్కీము నగూర్చియు, దీని నిర్వాహణముకు సంబంధించిన పద్ధతులనుగూర్చియు తమ యభిప్రాయము తెలుపుటకై సరియగు సమావేశమనుట కొరకు జనులు కొందరు దర్ఖాస్తుపెట్టుకొనియుండుట నిజమేనా? సదరు అనుజ్ఞ ఇవ్వబడలేదనుట నిజమేనా? ఇట్టి అనుజ్ఞ ఇవ్వబడని కారణములు తెల్పెదరా గవర్నమెంటువారు తెలిపెదరా?

[ఐ] ఈ స్కీమువల్ల సికింద్రాబాదు ప్రజలలో గొప్ప కలవరము కలిగినదని గవర్నమెంటువారికి తెలియునా? ఈ కలవరమును రూపుమాపుటకు గవర్నమెంటువారు ఏమిచేయనున్నారు? ఈ విషయమును సాకల్యముగా విచారించుటకు ఇండ్ల యజమానుల ప్రతినిధులుగల కమిటీ గవర్నమెంటువారు ఏర్పాటు చేయుదురా?

[జె] ఇండ్ల యజమానులు ఇండ్లను బాగుపరచి, ఆరాధముగను వారియువిషయానుకూలముగను చేయుటకు ఇష్టపడియుండుట నిజమేనా? వారిలాభములకు అంతగా నష్టము కలిగించని మంచియొక స్కీము సూచించుటకు వారితో సంప్రదించినారా?

[కె] ప్రజలదృష్టిలో సుమారు ౧౦౦౦౦ మంది జనులు ఇండ్లలోనుండి వెళ్లగొట్టబడుట ఎంతగొప్ప విపత్తో గవర్నమెంటువారికి తెలియునా? ఈరానున్న గొప్ప విపత్తునుండి కలుగు బాధలను తప్పించుటకుగాని తగ్గువ చేయుటకుగాని, గవర్నమెంటువారు ఎట్టి కార్యప్రణాళికను అవలంబించ దలచియున్నారు?

దక్కన్ ఆయుర్వేద వైద్యమండలి ఏమి చేయుచున్నది?

(ఒకిహింగ లేఖ)

ఈ దక్కన్ ఆయుర్వేద వైద్య మండలి యను సంస్థ ఆంధ్ర జనకేంద్ర సంఘము వారి యాజమాన్యమున అంగీరస సంవత్సర శ్రావణమాసమున శ్రీమాన్ మాడపాటి హనుమంతరావు పంతులుగారి గృహము (హైదరాబాద్ నారాయణగూడ ఫిర్యాది) న స్థాపింపబడినది.

ఈ మండలికి అధ్యక్షులుగా శ్రీ యుత వనమాల [illegible] రాయలవారు ఉపాధ్యక్షులుగా శ్రీయుత పాకీం [illegible] స్వామిగారు కార్యదర్శిగాను నియమింపబడిరి. యింకను కొందరు కార్యవర్గ సభ్యులుగా నేర్పబడిరి. మండలి స్థాపించినప్పటి నుండియు [illegible] విద్యాపీఠము నేర్పరచుటయు [illegible] ప్రోత్సాహమువలన కొంతవరకు జరిగినది. కాని తరువాత కార్యదర్శిగారి తీర్థయాత్రలతోను ఉపాధ్యక్షులగారి కాశీ యాత్రలతోను కాలము గడచినది. మండలి యభివృద్ధిని గూర్చిగాని మండలి యుద్దేశ్యములను నెరవేర్చుటకై తగు ప్రయత్నములుగాని నేటివరకు [illegible] కార్యక్రమముగాను జరిగి యుండలేదు.

శ్రీమాన్ ముదిగొండ బుచ్చయ్య లింగశాస్త్రిగారు యీ మండలికి [illegible] విద్యాపీఠమునకు [illegible] గా తమ ధర్మబోధక సమాజము [illegible] విద్యార్థులకు [illegible] ఆయుర్వేదవిద్య నుపదేశించుటయును [illegible] త్యాగమునకు [illegible] ఆయుర్వేదాభిమానముతో [illegible] విద్యాపీఠ [illegible] యింకేమి చేయగలము!

మండలి యేమియు చేయుచున్నది యని తెలుసుకొనవలెను, మండలి సభ్యులగు చందా దారులను [illegible]

యాదగిరి దేవాలయము ప్రజాభిప్రాయము

మహారాజశ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి — అయ్యా

[illegible] లో యాదగిరి [illegible] వ్రాసియున్నారు చాలా సత్యమైన సంగతులు, [illegible] వారము లవరకు వేసూ [illegible] హిందువుల దేవాలయము [illegible] తేమరు [illegible] కొని వేయింపగలరు. ఇంకా ఈ దేవళ్ యొక్క [illegible] సంవత్సరములు [illegible] ఈ ధీరకాయల రామరావు [illegible] బట్టె [illegible] పనిచేయుచున్నారు. సంవత్సరము [illegible] అహాయిండినది కనుక దీనియందు [illegible] లో [illegible] గారు ధీరకాయల రామరావుగారిని [illegible] నివ్వవద్దని హుకుంవ్రాసినారు. అట్టి దాఖలా కూడ ఉన్నది.

ఇట్లు

ఒకరు

—

[illegible] మండలి కార్యదర్శిగారికి [illegible] పర్యాయములు [illegible] వ్రాసిన జవాబే [illegible] స్వయముగా కలిసి మాట్లాడినను [illegible] [illegible] జాబ్ లోకము [illegible] గా నున్నది.

మండలి [illegible] ఆంధ్ర జనకేంద్ర [illegible] [illegible] తెలిపియున్నారు.

ఇకముందైనను మండలి [illegible] జరుగునదియు మండలి స్థాపించి సంవత్సరమై పోయినది గనుక వారి కార్యక్రమము [illegible] జరుపుటయు [illegible] లోకమునకు తెలియజేయునట్లు మండలి కార్యదర్శిగారు ఆయుర్వేద వైద్యమును ప్రోత్సహించుటకు [illegible] సాహాయ్యమును [illegible] ఆంధ్ర జన [illegible] ప్రయత్నము చేయగోరుచున్నాను.

శతావధాని


వేదాల తిరుపతి వేంకట రామానుజస్వామి

(ఆయుర్వేదాచార్య)

వచ్చియున్నారు వచ్చియున్నారు

శ్రీ దుర్గాజి

జోతిష్య పండిత్ రామ అవతార్ జేపూరు నివాసి [illegible] పట్నములోనికి వచ్చియున్నారు భూత్ భవిష్ వర్తమానము లోయు పెద్ద గ్రహముల జన్మనక్షత్రము జన్మ పత్రము చూచుట చేయుట నేర్చినవారు. మరియు [illegible] లో [illegible] ముకద్దమ, పరీక్షలో పాస్ ఫేల్ [illegible] పోవుట, గెలుచుట యిదిగాక మరియు ఏమైన అడిగితే ఆ చెప్పగలరు. మంచిమంచి రాజ సర్దారులవద్ద సర్టిఫికెట్ దొరకినది. బనేతు రామేశ్వర్ యాత్రచేసి వచ్చినారు. యంత్ర తంత్రమును యియగలరు [illegible] వాండ్లను [illegible] కలువగోరువారు [illegible] కలువగలరు [illegible] శాస్త్రము [illegible] ఉదయం ౭ గంటల నుండి ౧౨ గంటల వరకు పగలు ౩ గంటల నుండి ౬ గంటలవరకు కలువగలరు విలాసము — పురుషోత్తందాసు సర్వోత్తమ [illegible] గార్డెన్ [illegible] స్టేషన్ రోడ్డు [illegible] హాస్పటల్ ఎదుట



విత్తనములు

వర్ష చలికాలముల కొరకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు తోటపనిచేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం ఆర్ సిద్దరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు.
మాజీ హార్టికల్చరల్ సర్వే ఆఫీసర్ [illegible]
ది పాయినీర్ హార్టికల్చరల్ యిన్ స్టిట్యూట్
౧౫, రెసిడెన్సీరోడు హైదరాబాద్

'ఇప్పుడే వెలువడినది' త్వరపడుడు!

శిశురక్షణ

[illegible] మాత్రమే మీ యున్నవి

దుర్గాబాయి [illegible] మహిళా మహాసభాధ్యక్షురాలగు [illegible] లక్ష్మమ్మగారు రచించిన [illegible] ప్రతి తల్లియు తండ్రియు చదివి పరగిన గ్రంథము వెలవ్యయము. ౧౨౬ పేజీలకు ౦—౧౨—౦ మాత్రమే

వెంటనే ఆర్డర్లు పంపుడు
గోలకొండపత్రికా కార్యాలయము
తూప్రుబజారు హైదరాబాదు

శ్రీకృష్ణాభవను హోటలు

ఆబిడ్సు బజారు హైదరాబాదు

[illegible] లు, మంచిభోజనము [illegible] ఆన్నియు [illegible] సేవ [illegible]

[illegible] యన్. కృష్ణయ్య [illegible]

Krishna Bhavan Hotel.

దీపావళి ఉత్సవము తగ్గింపు ధరలు

ప్రతి ౫—౦—౦ రు కొనుటకు ఒక బహుమతి టిక్కెట్టు ఇవ్వబడును

బహుమతుల వివరము

౩౧ వెలువగల వస్తువులు బహుమతి ఇవ్వబడును

౧౫ అక్టో ౪౨ నుండి ౧౩ నవంబర్ ౪౩ వరకు

౧. రాజ్ చానకారు జోడు జరీచీర	౧౭. పసుపు ,,
౨. కేరాళపూపు జరీచీర	౧౮. కాశ్మీరు ,,
౩. బనారసు జరీచీర	౧౯. సిల్కు ,,
౪. ఖమఖాయు జరీచీర	౨౦. జార్జెట్ ప్రింట్ ఒకతాను
౫. ఆంజారు జట్టు జరీచీర	౨౧. ఆర్టిఫిషల్ సిల్కు ఒక తాను
౬. [illegible] జరీచీర	౨౨. జరీ బనారసి [illegible]
౭. కొరుదాని జరీచీర	౨౩. బనారసి [illegible] రుమాలు
౮. భూపాల జరీచీర	౨౪. బనారసి జరీపట్టు
౯. నమూనా చీర	౨౫. [illegible] జరీ శాలువ
౧౦. ఆర్టిఫిషల్ సిల్కుచీర	౨౬. [illegible] శాలువ ౧
౧౧. [illegible] జట్టు చీర	౨౭. [illegible] ౧
౧౨. [illegible] ౧/౩	౨౮. [illegible]
౧౩. [illegible] బనారసి జరీ	౨౯. [illegible] ౧
౧౪. [illegible]	౩౦. [illegible] ఆర్టిఫిషల్ సిలుకు ౧
౧౫. [illegible]	౩౧. [illegible] ౧.
౧౬. [illegible]	

ఆర్. ఆర్. గోపాల్ బట్టల దుకాణము. అల్లావుద్దీన్ బిల్డింగు పత్తర్ గట్టి హైదరాబాదు

[illegible]

REG No N 45

Reg No M 2183

National Trading Company
24 Bharat Bhavan,
Kalbadevi Road,
Bombay.

STAMP

Printed and published by ... at the Golkonda Power Press, ...